www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 6 డిసెంబర్ 2025

5

కోనసీమ

టేకిలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

టేకి గ్రామంలో రూ.2.62 కోట్ల నిర్మించనున్న 33/ 11 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వర రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ కుక్కల నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడారు. వచ్చేనెల జనవరి9న మంత్రిచే సబ్ స్టేషన్ ప్రారంభించేలా నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి అబ్బు, ఎఎంసి ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, టిడిపి నాయకులు దాసరి శ్రీనివాస్, రెడ్డి ప్రసాద్, ఎంపిటిసి యు.వీరవేణి తదితర నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

ఇసుక తవ్వకాలు చేపట్టాలి

- పారదర్శకంగా సరఫరా చేయాలి
- కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్
- ఇసుక నిల్వలు తదితర అంశాలపై సమీక్ష

సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ఉచిత ఇసుక పాలసీకి అనుగుణంగా ఇసుక తవ్వకాలు, రవాణా, పంపిణీ ప్రక్రియలను పారదర్శకంగా, సమర్ధవంతంగా చేపట్టాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సజావుగా ఇసుక సరఫరా చేయాలన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమా వేశం కమిటీ సభ్యులతో కలెక్టర్, ఛైర్మన్ ఆర్. మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. దీనిలో ప్రధానంగా ప్రస్తుత ఇసుక నిల్వలు, ఇప్పటి వరకు నిర్వహించిన లావాదేవీలు, ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థ, రవాణా నియంత్రణ, అక్రమ తవ్వకాలపై చర్యలు వంటి అంశాలపై కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. మ్యాప్‌లో ఆధారంగా ఇసుక నిల్వల ప్రాంతాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగానికి అవసరాలను దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శ కాలు, చట్టాలను ప్రకారం సక్రమంగా చర్యలు తీసుకోవడమే కమిటీ ప్రధాన ధ్యేయమన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుగుణంగా జిల్లాలో ఇసుక నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయా లని సూచించారు. ప్రస్తుత స్టాక్ యార్డ్ లలో ఉన్న ఇసుక నిల్వల ను సమీక్షించి అనుమతి లతో కొనసా గుతున్న 9 ఇసుక రీచులను ఈనెల 15 వ తేదీ నుండి రీచ్ ఇసుక తవ్వకాలు పునఃప్రారంభించాలని భూగర్భ గనుల శాఖ అధికా రులను ఆదేశించారు. భవన నిర్మాణ రంగానికి ఎటు వంటి ఇబ్బంది లేకుండా ఇసుకను సజావుగా సరఫరా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని నిర్మాణ రంగ భవన కార్మికుల ఉపాధిని నిరంత రాయంగా కొనసాగించేలా ఇసుకను సరఫరా చేయాలన్నారు. గోదావరి నది ప్రాంతాలలో డ్రోన్ సర్వే ఆధారంగా ఇసుక నిల్వలను గుర్తించి, పరిశీలన బ ందాలు ఎంత స్థాయిలో ఇసుక నిలవలు ఉన్నాయో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, గనులు భూగర్భ శాఖ ఎడి ఎల్.వంశీధర్ రెడ్డి, రహదారులు భవనాల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ బి.రాము, భూగర గర్భ జల శాఖ ఎడి ప్రత్యూష, డిపిఒ శాంత లక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ పర్యవేక్షక ఇంజినీర్ ఎవిఎస్.రాజన్, జిఎస్‌డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ సుబీయ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక భరోసాతోనే మహిళల సాధికారత

ఆత్రేయపురం: ఆర్థిక భరోసాతోనే మహిళల సాధికార దిశగా అడుగులు వేస్తారని కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. డ్వాక్రా సంఘాలు పేదరిక నిర్మూలన పథకాల వర్తింపు సంఘటితశక్తితో ప్రజాప్రియ పచ్చళ్ళ తయారీ కార్యక్ర మాన్ని సమర్ధవంతంగా నిర్వహించి లాభాలను అర్జించాలని మహిళలకు సూచించారు. శుక్రవారం మండలం పరిధిలోని నార్కేడిమిల్లి గ్రామంలో 11 మంది డ్వాక్రా సంఘ మహిళలతో నిర్వ హిస్తున్న ప్రజాప్రియ పచ్చళ్ల తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పచ్చళ్ల విక్రయించి స్థిరమైన లావాదేవీలు నిర్వహిస్తూ పరిశ్రమను లాభాల దిశగా నిర్వహించాలని సూచించారు. తయారీ ప్రక్రియ ప్రణాళిక గురించి డ్వాక్రా మహిళలను ప్రశ్నించారు. పచ్చడి తయా రీలో పరిశుభ్రత నిబంధ నలు పాటించాలని, నిర్జన పద్ధతులు, ప్రామాణిక రుచులతో పచ్చళ్ళు తయారు చేయాలన్నారు. స్థానిక రైతు బజార్లలో విక్రయాలు చేపట్టాలన్నారు. కస్టమర్ల నుండి అభిప్రాయాలు సేకరిస్తూ వ్యాపార అభివృద్ధికై ముందుకు సాగాలన్నారు. గిడ్డంగి నిల్వ నిర్వహణ గ్రామీణ మహిళలకు ఉద్యో గావ కాశాలు, స్థిరమైన ఆదా యంతో ఆర్థిక స్వయం సమృద్ధిని సాధించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ పి.శ్రీకర్, డిప్యూటీ తహశీల్దార్ రామచంద్ర మూర్తి, ఎపిఎం గంగాధర్, విఆర్ఒ పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న కొబ్బరి, వరి పంటల పరిశీలన

పాశర్లపూడి బాడవలో పరిశీలిస్తున్న అధికారుల బృందం

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి బాడవలో ఒఎన్‌జిసి డ్రిల్లింగ్ సైట్లు, ఇతర కార్యకలాపాల వల్ల పాడైన కొబ్బరి తోటలు, వరి పంటలను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశాల మేరకు ఏడుగురు అధికారుల బృందం శుక్రవారం పరిశీలించింది. గత 16 ఏళ్ల నుంచి ఒఎన్‌జిసి డ్రిల్లింగ్ కార్యకలాపాల వల్ల సుమారు 400 ఎకరాల్లో వరి పంటతో పాటు, కొబ్బరి తోటలు దెబ్బతిన్నాయని ఇటీవల రైతులు చేసిన ఫిర్యాదుపై కలెక్టర్ స్పందించారు. అధికారులు మొదటిరోజు కొబ్బరి చెట్లు, దెబ్బతిన్న వరి పొలాలను స్వయంగా పరిశీలించి రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఒఎన్‌జిసి కార్యకలాపాల వల్ల ముంపు సమస్యతో పాటూ కాలుష్యం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నామని రైతులు అధికారుల బృందానికి వివరించారు వీటిని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అమలాపురం ఆర్‌డిఒ కె.మాధవి తెలిపారు. ఈ అధికారుల బృందంలో హార్టీ కల్చర్ జెడి బి.వి.రమణ, అగ్రికల్చర్ జెడి బోసు బాబు, తహశీల్దార్ పి.సునీల్ కుమార్, వ్యవసాయాధికారి ఎన్‌వివి.సత్యనారాయణ, డ్రెయిన్స్ పొల్యూషన్ బోర్డు, ఒఎన్‌జిసి అధికారులు పాల్గొన్నారు.

తాగునీరు అందించడమే లక్ష్యం: ఎంఎల్ఎ

ప్రజాశక్తి - రాజోలు

ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యంగా సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ పనులు ప్రారంభించామని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్‌లో భాగంగా రాజోలు, గుడిమెల్లంక గ్రామాలలో వాటర్ ట్యాంకులకు ఎంఎల్ఎ శంకుస్థాపనన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ ప్రతి రోజూ స్వచ్ఛమైన నీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. తీరప్రాంత గ్రామాల్లో నేటికి కూడా మంచి నీటి కష్టాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని అన్నారు. ఆ సమస్యలను పరిష్కరించి ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్నదే ధ్యేయమన్నారు. రూ.1650 కోట్ల సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ మంచి నీటి సరఫరా లో భాగంగా రాజోలు నియోజకవర్గంలో అనేక వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. వాటన్నిటిని త్వరలోనే ప్రారంభించి సమృద్ధిగా ప్రతి ఇంటికి నీరు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజోలు గ్రామం నందు మట్టపర్తి కాలవగట్టు వద్ద 40 కెవిఎల్ వాటర్ ట్యాంకు, పాత బస్టాండ్ పెద్దింట్లమ్మ టెంపుల్ వద్ద 40 కెవిఎల్ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఎంఎల్ఎ శంకుస్థాపన చేశారు. గుడిమెల్లంక గ్రామం శాంతినగర్ నందు 30 కెవిఎల్ వాటర్ ట్యాంకు, మగ్రిపేట ఎవిఎస్ కాలనీ నందు 30 కెవిఎల్ వాటర్ ట్యాంకునకు, మూలపోడు ప్రాథమిక పాఠశాల వద్ద 20 కెవిఎల్ వాటర్ ట్యాంకునకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో నిబంధనలు అమలు చేయాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

గురుకుల పాఠశాలలో విద్యార్థినిల భద్రతా నియమ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని డిఇఒ డాక్టర్ ఎస్‌కె.సలీమ్ బాషా పేర్కొన్నారు. మండలంలోని ఠానేలంక అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన విద్యార్థిని ఘటనపై పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇకపై విద్యార్థినిల భద్రతకు రూపొందించిన నియమ నిబంధనలను అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా గర్ల్ ఛైల్డ్ డెవలప్ మెంట్ అధికారి ఎంఎకె.భీమారావు మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పిల్లల భద్రత, శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లల వద్దకు వచ్చే తల్లిదండ్రులు పరాయి వ్యక్తులను తీసుకురాకుండా సహకరించాలన్నారు. కేవలం నిర్దేశించిన సమయాల్లోనే వచ్చి సహకరించేలా వారికి అవగహన కల్పించాలన్నారు. ఈ బ ందంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

ప్రజాశక్తి - కొత్తపేట

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్‌ను ఎంఎల్ఎ బండారు సత్యానందరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం అర్జీలకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 238 వినతులు అందాయి. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎంఎల్ఎ బండారు

ఉత్సాహంగా పిటిఎం 3.0

కామనగరువులో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పేరెంట్ టీచర్స్ మీట్ (పిటిఎం)3.0ను శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తూ విద్యార్థుల నమగ్ర వికాసమే లక్ష్యంగా పిటిఎం 3.0 సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలం లో నిర్వహిస్తోందని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కామనగరువు పంచాయ తీలోని పితానివారిపాలెం ఎంపిపి పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా పిటిఎం కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. జిల్లా వ్యాప్తంగా 1582 పాఠశాలలు, 13 జూనియర్ కళాశాలలో మెగా పిటిఎం 3.0 నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఇఒ షేక్ సలీం బాషా, సర్పంచ్ నక్క అరుణ కుమారి, సమగ్ర శిక్ష ఎపిసి జి మమ్మీ, స్కూల్ కమిటీ సభ్యులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోన: మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో పిటిఎం 3.0 నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో అధికారులు, ప్రజ ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ రవి కిరణ్, ఎంపిడిఒ వెంకటాచలం, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: విద్యార్థులు ధృడసంకల్పంతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉత్తమంగా రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపిడిఒ ఎ.రాజు, సొసైటీ ఛైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు. మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం అన్నారు. ఎస్‌టి ఎస్‌ఎన్‌ఎం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శివరాం కుమార్ ఆధ్వర్యంలో ఎస్‌ఎంసి ఛైర్మన్ నాగిరెడ్డి రాము అధ్యక్షతన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి పిటిఎం 3.0ను నిర్వ:హించారు. మండల పరిధిలోని 18 గ్రామాల్లో ఉన్న ప్రభుత్వం స్కూల్లో మెగా పిటిఎం 3.0 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపక వంశీకులు తిరణాతి వెంకటేశ్వరరావు, నేతలు నాగిరెడ్డి రామకృష్ణ, సూరపు రెడ్డి సత్య, అడబాల వీర్రాజు, శిరంగుల సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజోలు: విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మానసిక ఒత్తిడి జయించాలని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలులోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం 3.0 నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ పాల్గొని మాట్లాడుతూ విదార్థులు ప్రణాళికా బద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు వెళ్లే ప్రగతి సాధిస్తారని అన్నారు. విద్యపైనే దృష్టి కేంద్రీకరించాలని కోరారు. త్వరలోనే వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితిల్లోనూ మానసతిక ఒత్తిడికిలోను కావద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కడలి శ్రీదుర్గ, ఎంఇఒ అబ్రహం, స్థానిక సర్పంచ్ రేవు జ్యోతి, ఎంపిటిసిలు చెల్లింగి ఈశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అయినవిల్లి: మండలంలోని ముక్తేశ్వరం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మెగా పేరెంంట్స టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన బోధనా సామగ్రి, వృత్తి విద్యా సామగ్రి, గ్రంథాలయ పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గత ఏడాది టెన్త్ పరీక్షల్లో 500 మార్కులు దాటిన 15 మంది విద్యార్థులకు సినీ నటి శాంతిరావు, దర్శకులు, నిర్మాత శేష సింధూరావు, రాచకొండ ప్రభావతి సౌజన్యంతో సమకూర్చిన నగదు బహుమతును సుమారు రూ.25వేలు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కుడిపూడి శాంతావతి, ఉప సర్పంచ్ కుంచె సూర్యప్రకాశరావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ యడ్ల లక్ష్మీ దుర్గ, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: మండలంలోని వివిధ పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్ ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. పాతఇంజరం, కొమరగిరి, మురమళ్ల, జి.వేమవరం తదితర పాఠశాలల్లో హెచ్‌ఎంల అధ్యక్షతన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహించారు. ఐ.పోలవరం హైస్కూల్‌కు ఆర్‌జెడి జి.నాగమణి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ప్రధానంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలకమన్నారు. కార్యక్రమంలో భాగంగా ఫిజిక్, బయోలజీ ల్యాబ్‌లు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ తదితర ప్రయోగశాలను సందర్శించారు. కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ సమగ్రశిక్ష ఎపిసి మమ్మి, సిఎంఒ బొరుసు సుబ్రహ్మణ్యం, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బొలిశెట్టి వీర్రాజు, కో ఆప్టేడ్ మెంబర్ సాగిరాజు సూరి బాబు, డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు, బొంత సత్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో రామచంద్రపురం నియోజకవర్గంలోని హైస్కూళ్లలో, ప్రాథమిక పాఠశాలల్లోనూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహించారు. కె.గంగవరం మండలంలోని శివల, పామర్రు హైస్కూళ్లలోనూ, ద్రాక్షారామం, హసన్‌బాద హైస్కూళ్లలో పిటిఎం 3.0ను ఘనంగా నిర్వహించారు.

అమలాపురం: పట్టణంలో మహాత్మా గాంధీ మునిసిపల్ హైస్కూల్‌లో జరిగిన మెగా పిటిఎం 3.0 కార్యక్రమానికి ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మునిసిపల్ ఛైర్మన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, అమలాపురం టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.

పెదపట్నంలంక హైస్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన తిలకిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

మామిడికుదురు : భావిభారత సమాజం పాఠశాలల నుంచే రూపొందుతుందని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు పెదపట్నం లంక హైస్కూల్లో మెగా పిటిఎం 3.0లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, డిఆర్‌డిఎ పీడీ జయచంద్ర గాంధీ, ఎంపిడిఒ జి.భవాని, ఎంఇఒ లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం : విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించినపుడే అభివృద్ధి సాధ్యమౌతుందని తహశీల్దార్ టి. సుభాష్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పి.లక్ష్మి ప్రశాంతి అధ్యక్షతన పిటిఎం 3.0 సమావేశం జరిగింది. సమావేశంలో నిమ్మకాయల వెంకటేష్ కళా శాలలో పరిశుభ్రత, కళాశాల ఆస్తుల పరిరక్షణకు, ప్రహరి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల మధ్యాహ్న భోజన సమయంలో ప్రత్యేక రూమ్ కేటాయించాలని కోరుతూ ప్రిన్సిపల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు కిరణ్, శ్రీనివాస రావు, రామరాజు, దుర్గా ప్రసాద్, భాను ప్రకాష్ లతో పాటు పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అయినా పురం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని రామలక్ష్మి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పిటిఎం 3.0 నిర్వహించారు. కొత్తలంక, ముమ్మిడివరం బాలికోన్నత పాఠశాల, అనాత వరం తదితర పాఠశాలల్లో పిటిఎం 3.0 సమావేశాలు నిర్వహించారు.

పిటిఎం 3.0లో మాట్లాతున్న రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

రావులపాలెం: ప్రభుత్వం నిర్వహిస్తున్న పిటిఎం కార్యక్రమాలు విద్యార్థులకు దోహదపడతాయని ఎస్‌ఎంసి ఛైర్మన్ జాలాది సహదేవుడు అన్నారు. పొడగట్లపల్లిలో ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శేషుకుమార్ అధ్యక్షతన ప్రత్యేక అధికారి హౌసింగ్ ఏఈ ఎస్ జేజిబాబు పర్యవేక్షణ, ఎస్‌ఎంసి ఛైర్మన్ జాలాది సహదేవుడు ఆధ్వర్యంలో మెగా పిటిఎం 3.0 నిర్వహిం చారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. ఈకార్యక్రమంలో సత్రం ఛైర్మన్ గోపిశెట్టి సత్తిపండు, ఎంపిటిసి సఖినాల నాగజ్యోతి గణపతి, కో ఆప్టెడ్ సభ్యులు వీటి సూర్యకుమారి రాంబాబు, ఎస్‌ఎంసి వైస్ ఛైర్మన్ సిహెచ్.బాబ్జీ, మాజీ సర్పంచ్‌లు కుడుపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం హైస్కూల్లో మాట్లాడుతున్న ఆర్‌జెడి జి.నాగమణి

హసన్‌బాద హైస్కూల్లో మెగా పిటిఎం 3.0

కార్టూ'నిజం'



మండాలమ్మపేటలో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి కథనానికి అధికారుల స్పందన

ప్రజాశక్తి -రామచంద్రపురం

'మండాలమ్మపేటలో సమస్యల తిష్ట' శీర్షికను శుక్రవారం 'ప్రజాశక్తి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. మండలంలోని ద్రాక్షారామం గ్రామపంచాయతీ పరిధిలోగల మండాలమ్మపేట దళితవాడలో నెలకొన్న సమస్యలతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. గ్రామ కార్యదర్శి పెట్టా సత్యనారాయణ మంచినీటి ట్యాంకును శుభ్రం చేయించారు. స్వచ్ఛమైన మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారు. దీంతో శుక్రవారం ఉదయం స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేశారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికులను నియమించి పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించారు. గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ వర్షం కారణంగా రెండు రోజులు పాటూ చెత్త సేకరణ పనులు నిలిచిపోయాయని అన్నారు. ఎప్పటికప్పుడు చెత్త తొలగించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అదేవిధంగా గ్రామస్తులంతా డ్రెయినేజీల్లో చెత్త వేయకుండా పరిశుభ్రత పాటించాలని అన్నారు. నిలవ చేసుకున్న చెత్తను ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బందికి అందజేస్తే దానిని డంపింగ్ యార్డ్‌కు తరలిస్తారన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారమైనందుకు మండాలమ్మపేట వాసులు 'ప్రజాశక్తి' కృతజ్ఞతలు తెలిపారు.

మండాలమ్మ పేటలో తొలగిస్తున్న చెత్త

శుక్రవారం సరఫరా చేసిన స్వచ్ఛమైన తాగునీరు

గొల్లవిల్లిలో ఐక్య క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గొల్లవిల్లి సిఎస్‌ఎం కాలేజీ గ్రౌండ్‌లో శుక్రవారం పాస్టర్స్ వెల్ఫేర్ మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అసోసియేషన్ మండల అధ్యక్షుడు టికెవి.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ ఆనందరావు మాట్లాడుతూ మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోయేషన్‌కు మండలంలో స్థలం కేటాయించి, పక్కా భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, సొసైటీ అధ్యక్షులు మంచెం బాలకృష్ణ, నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, గెడ్డం సురేష్ బాబు, పినిపే జయరాజ్, అసోసియేషన్ కార్యదర్శి డిఆర్‌ఎస్.శాస్త్రి, గౌరవ అధ్యక్షులు ఎన్‌ఏసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఆనందరావు

కరాటేలో మోడరన్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

వైజాగ్‌లో గురువారం జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఎబిసి మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు 4వ తరగతి చదువుతున్న పంపన రామసాయి సాకేత్ అండర్ - 11 కేటగిరీలోప్రథమ స్థానం సాధించినట్లు అకాడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన అభినందన సభలో రామ్ సాకేత్ ను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు, అకాడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి, ప్రైమరీ స్కూల్ స్టాఫ్ అభినందించారు.

రబీకి సాగునీటి సరఫరాపై సమీక్ష

ప్రజాశక్తి- కొత్తపేట

కొత్తపేట ఆర్‌డిఒ కార్యాలయం రబీలో సాగునీ టి సరఫరా, వినియోగం విషయమై ఆర్‌డిఒ పి శ్రీకర్ అధ్యక్షతన సమీక్ష సమావేవం శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి గోపాలపురం, అవిడి, గన్నవరం, అయినవిల్లి, ఆలమూరు నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులు, వీటి పరిధిలో గల నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, డివిజనల్ ఇంజనీర్లు (డ్రెయిన్లు), కొత్తపేట, పి. గన్నవరం, డివిజనల్ ఇంజినీర్లు (కెనాల్స్), కొత్తపేట, పి.గన్నవరం, కొత్తపేట డివిజన్ పరిధిలోని సహాయ ఇంజినీర్లు (డ్రెయిన్లు), సహాయ ఇంజినీర్లు (కెనాల్స్) హాజరయ్యారు. సమావేశములో పంట కాలువలపై సమస్యలు చర్చించారు.

100 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

విలసవిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం కపిలేశ్వరపురం ఎల్‌వి.ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ సలాది ఊర్మిళదేవి ప్రారంభించారు. శిబిరంలో సుమారు 100 మంది కంటి రోగులకు పరీక్షలు చేశారు. 23 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం ఎంపిక చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, విఆర్ఒ కె.వెంకటరమణ, నందుల సత్య, కడియం సత్యనారాయణ, బళ్ల మరిడేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

7 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

సీతానగరం మండలం పురుషోత్తపట్నంలో ఒక మహిళ నుంచి ఏడు కేజీల గంజాయిని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు. తమకు అందిన సమాచారం మేరకు పురుషోత్తపట్నం బస్టాండ్ సెంటర్లో ఒక మహిళను గుర్తించి ఆమె వద్ద నుండి ఏడు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. మహిళ మహారాష్ట్రకు చెందినదిగా గుర్తించామన్నారు. పురుషోత్త పట్నంలో అనుమానాస్పదంగా సంచరించడంతో స్థానికులు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో, ఈ మేరకు పోలీసులు, వీఆర్ఓలు పోసిపో బాబూరావు, వెంకటేశ్వరరావు సమక్షంలో మహిళను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

భూ తగాదాలో వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి – సఖినేటిపల్లి

భూమి తగాదా నేపథ్యంలో వ్యక్తిపై ఇరువురు దాడి చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇవి.. సఖినేటిపల్లి మండలం గొంతినేలకు చెందిన కనుమూరి సాయి రాజు, సోదరుడు లక్ష్మీనరసింహరాజు, చెల్లెలు వరలక్ష్మికు తన తండ్రి సత్యనారాయణ రాజు ద్వారా అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తాలూకా 51 సెంట్ల భూమి సంక్రమించింది. ఈ భూమి కోసం కొంతకాలంగా వివాదం జరుగుతోంది. తన తండ్రి మరణం తర్వాత నుండి స్వామివారికి అస్తి పన్ను తానే కడుతున్నానని సాయిరాజు తెలిపారు. అయితే 2022 నుంచి ఈ ఆస్తిని తమ చెల్లెలు వరలక్ష్మి భర్త అల్లూరి బాలకృష్ణంరాజు అక్రమంగా బదలాయించుకున్నారని అన్నారు. దీనిపై ఎన్నిమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదన్నారు. తమ తండ్రి ద్వారా సంక్రమించిన భూమి వద్ద గురువారం శుభ్రం చేసేందుకు వెళ్లగా బాలకృష్ణంరాజు అనుచరులైన అల్లూరి సీతారామరాజు, పేరిచర్ల సత్యనారాయణ రాజు దాడి చేసి గాయపరిచారని సాయిరాజు తెలిపారు. చేతికి బలమైన గాయం కావడంతో రాజోలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సాయిరాజు చికిత్స పొందుతున్నారు. దీనిపై మెడికో లీగల్ కేసుగా పోలీసులు కేసు నమోదు చేశారు.

గోదావరిలో వృద్ధుని మృతి

ప్రజాశక్తి – ఆత్రేయపురం

గౌతమి గోదావరి నదిలో ఒక వృద్ధుడు పడి మృతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదుచేశారు వారి వివరాలు ప్రకారం. మండలంలోని పులిదిండి గ్రామానికి చెందిన వల్లి సత్య నారాయణ (60) గత నెల 27న ఇంట్లో నుండి ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లారు. సాయంత్రం అయినప్పటికీ ఇంటికి అతను తిరిగి రాలేదు. దీంతో అతని కోసం కుటుంబ సభ్యులు వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు అప్పట్లో సత్యనారాయణపై మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో శు క్రవారం మండలంలోని ఏటిగట్టు ప్రాంతం గ్రామ వద్ద గౌతమి గోదావరి నదిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి – కపిలేశ్వరపురం

మండలంలోని వాకతిప్ప గ్రామ శివారులో గురువారం రాత్రి మృతదేహం లభ్యమయ్యింది. ఈ ఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. శుక్రవారం అంగర పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. బుధవారం రాత్రి వాకతిప్ప గ్రామ శివారులో గడ్డిమామ వద్ద గుర్తు తెలియని పురుషుని మృతదేహం ఉన్నట్టు తమకు వచ్చిన సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని పరిశీలించినట్టు తెలిపారు. సమీపంలో ఒక పక్క మండలాలకు సమాచారం ఇవ్వగా రామచంద్ర పురం గ్రామానికి చెందిన గుబ్బల రమణ(59)గా గుర్తించారు. మృతుడు రామచంద్రపురం మోడరన్ కాలేజ్ నందు బస్సు క్లీనర్‌గా పనిచేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. బస్సు కోరుమిల్లి గ్రామంలో పెట్టి దానిలో పడుకునేవాడన్నారు. గత 27వ తేదీ నుంచి అతను కనపడకపోవడం, చుట్టుపక్కల గాలించినా అతని ఆచూకీ తెలియలేదు. గురువారం రాత్రి గ్రామ శివారులోని డి.మణికంఠ పొలం గడ్డిమామ దగ్గర మృత దేహాన్ని గుర్తించి అక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రమణ మృతదేహాన్ని అతని బావమరిది గుత్తుల శ్యామ్ గుర్తించారు. అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరీష్‌కుమార్ తెలిపారు. శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

బ్యారేజీ గేట్లకు తూట్లు

- గేట్లకు రంధ్రాలు పెట్టి రొయ్య సీడు సేకరణ
- గోదావరి దిగువకు వృధాగా పోతున్న సాగునీరు

ప్రజాశక్తి – ఆత్రేయపురం

బొబ్బర్లంక కాటన్ బ్యారేజీ మధ్య డెల్టా కాలువ పరిధిలో గల లాంలీలు వెళ్లే మార్గంలో ఉన్న బ్యారేజీ గేట్లకు రంధ్రాలు పెట్టి రొయ్య సీడు సేకరణ చేస్తున్నారు. దీనిని నియంత్రించేందుకు గతంలో బొబ్బర్లంక గ్రామంలో మత్స్య శాఖ కార్యాలయం ఉండేది. మత్స్య శాఖ అధికారులు రొయ్య సీడు సేకరించి విక్రయించేవారు. దశాబ్దం కాలం నుంచి మత్స్య శాఖ అధికారులు రొయ్య సీడ్ సేకరించకపోవడంతో గ్రామానికి చెందిన కొంతమంది అనధికారంగా బ్యారేజీ గేట్లకు రంధ్రాలు పెట్టి రొయ్య సీడు సేకరించి బహిరంగంగానే మార్కెట్లో అమ్ముకుంటున్నా వారిని అడ్డుకొనే నాధుడే కరువయ్యారు. దీంతో వారు బ్యారేజీ పోవడున్న గేట్లకు రంధ్రాలు పెట్టి రొయ్య సీడు సేకరించి బయట మార్కెట్లో అమ్ముకుని రూ.లక్షలు ఆర్జిస్తున్నారు. దీని నియంత్రించవలసిన గోదావరి హెడ్ వర్క్స్ అధికారులు కానీ, మత్స్య శాఖ అధికారులు కానీ పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు తావిస్తోంది. ఈ నేపథ్యంలో గోదావరిలో నీటిమట్టం తగ్గడం తో ఉభయగోదావరి జిల్లాలోని పంట పొలాలకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సీలేరు నది నుంచి గోదావరి నదికి నీర మళ్లించి రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి హెడ్ వర్క్స్ విభాగపు అధికారులు చూస్తున్నారు. ఈ తరుణంలో కాటన్ బ్యారేజీ ధవళేశ్వరం నుంచి బొబ్బర్లంక, మద్దూరు లంక, విజ్జేశ్వరం వరకు బ్యారేజీ పోవడునా గేట్లకు రంధ్రాలు పెట్టి రొయ్య సీడు సేకరించడంతో సాగునీరు అదనంగా గోదావరి దిగువకు సముద్రంలో కలిసిపోతుంది. బ్యారేజీ గేట్లకు రంధ్రాలు పెట్టడంతో పట్టర్లు పాడైపోయే ప్రమాదం లేకపోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో కాటన్ బ్యారేజీ మూడుచెంట భద్రత ఏర్పాటు చేసి పర రక్షించేవారు. కానీ ఇప్పుడు గోదావరి హెడ్ వర్క్స్ పరిధిలోగల ఉద్యోగాలకు రిక్రూట్మెంట్ లేకపోవడంతో బ్యారేజీ భద్రత కరువుతోంది.

మధ్య డెల్టా గేట్లకు రంధ్రాలు పెట్టి సేకరిస్తున్న రొయ్య సీడు

నార్కెడిమిల్లి వద్ద వృధాగా పోతున్న తాగు నీరు

పగిలిన పైప్‌లైన్, గోదావరి జలాలు వృథా

ప్రజాశక్తి – ఆత్రేయపురం

నార్కెడిమిల్లి గ్రామం వద్ద రాజవరం పొడలంక ఆర్అండ్‌బి రోడ్డు చెంత బొబ్బర్లంక నుంచి గ్రామాలకు సరఫరా చేసే గోదావరి శుద్ధి జలాలు పైపులైన్ పగిలిపోయింది. దీంతో రెండు నెలలుగా గోదావరి జలాలు వృథాగా పోతున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధి చేసిన గోదావరి జలాలు వృధాగా పోతూ కలుషితం అవుతున్నాయి. మండలంలోని గ్రామాలలో తరచూ ఏదో ఒక ప్రదేశంలో పైప్‌లైన్లు పగిలి తాగు నీరు వృథాగా పోతోంది దీంతో మండలంలోని గ్రామాల ప్రజలకు గోదావరి జలాలు అందని ద్రాక్షగా మిగిలాయి.

రబీ సాగుకు సన్నద్ధం

ప్రజాశక్తి – రామచంద్రపురం

తొలకరి చేలు తడి ఆరకముందే రైతులు రబీ పనులను ప్రారంభించారు. శు క్రవారం రైతు లు దమ్ములు ప్రారంభించారు. దిత్వా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పంట చేలల్లో నీరు నిల్వ ఉండటంతో దమ్ము లు చేయడానికి అనుకూలంగా ఉంది. రామ చంద్రపురం మండలంలో ఎకరాలలోను, కె.గంగవరం మండలంలోని 15 వేల ఎకరా ల్లో, కాజులూరు మండలంలో 16 వేల ఎకరాల్లో రబీ సాగుకు రైతులు సిద్ధమ య్యారు. తొలకరిలో నష్టాలు పూడ్చుకోవాలని రైతులు సేద్యం చేస్తున్నారు.

వేగాయమ్మపేట వద్ద దమ్ము చేస్తున్న రైతు

వర్షాలకు మొలకెత్తిన ధాన్యం

ప్రజాశక్తి – రామచంద్రపురం

తుపాను ప్రభావంతో కొద్ది రోజులు వర్షాలు కురిశాయి. ఈ కారణంగా రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం తడిసిపోయింది. దీంతో శుక్రవారం వాతా వరణం తెరిపి ఇవ్వడంతో రైతులు తడి సిన ధాన్యాన్ని ఆరబెట్టుకున్నారు. అయితే పలుచోట్ల ధాన్యం తడిసిపోయి మొలకెత్తడంతో రైతులకు మరింత నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఇప్పటి వరకూ పంట నష్టపరిహారం ప్రకటించకపోవ డంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యా రు. తొలకరి పంట నష్టపరిహారం నమోదు ప్రక్రియ పూర్తయి నప్పటికీ దీనిపై ప్రభుత్వం ఇప్పటివరకూ ప్రకటన చేయలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రబీ పెట్టుబడులకు వెంటనే తొలకరి నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

శివల మెయిన్ రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం

వెంకటాయపాలెం హైస్కూల్ విద్యార్థులకు మెమెంటోలు అందిస్తున్న సర్పంచ్ సతీష్‌కుమార్

స్కూల్ గేమ్‌లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి – రామచంద్రపురం

వెంకటాయపాలెం హైస్కూల్లో శుక్రవారం స్కూల్ గేమ్స్‌లో విజయం సాధించిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ఎల్లమెల సతీష్‌కుమార్ బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని విజేతలకు మెమెంటోలు అందజేసిన అనంతరం ఆమె ప్రసంగించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ దడాల రాజేశ్వరి, ఎంపిటిసి సభ్యురాలు కరిత వెంకటేశ్వరి, విద్యా కమిటీ వైస్ ఛైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్‌లో చాగల్లు విద్యార్థులకు బంగారు పతకం

ప్రజాశక్తి – చాగల్లు

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీల్లో చాగల్లు విద్యార్థులకు బంగారు పతకం దక్కింది. ఈ నెల 1 నుంచి 3 వరకూ పల్నాడు జిల్లా పిడుగురాళ్ల లో పోటీలు జరిగాయని పీడీ జె.విజయలక్ష్మి తెలిపారు. ఈ జట్టులో 12 మంది తమ పాఠశాల విద్యార్థులే ఉండటం గర్వకారణమని హెచ్ఎం వాసవి అన్నారు. బంగారు పతకం సాధించడమే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. వారిని ఉపాధ్యాయులు, హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది, దాత ఎమ్.డి.నవీన్ అభినందించారు.

టిడ్కో ఇళ్ల పనుల పరిశీలన

ప్రజాశక్తి – నిడదవోలు

నిడదవోలు పురపాలక సంఘ పరిధిలోని తిరుగూడెంలో గత ప్రభుత్వంలో నిలిచిపోయిన టిడ్కో గృహాల పునరుద్ధరణ పనులను శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ తోట కృష్ణవేణి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రంగా రమేష్, మార్గాన ప్రమోద్‌కుమార్, టిడ్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేగేశ్వరపురంలో అన్నదానం

ప్రజాశక్తి – తాళ్లపూడి

మండలంలోని వేగేశ్వరపురంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద జరుగుతున్న ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం 4వేల మందికి అన్నదానం చేశారు. సర్పంచ్ కొమ్మిరెడ్డి వరకూరామారావు, సిర్ల బసవయ్య, గంగారావు తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి – ముమ్మిడివరం

విలేకరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా నాయకుడు కెల్లిబెల్లి తులసి రావు డిమాండ్ చేశారు. నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ని జిల్లా కార్యాలయాల ప్రాంగణం లోని డిఎంహెచ్ఓ కార్యాలయం నందు శుక్రవారం వివిధ ప్రజాసంఘాల నాయకులు జిల్లా వైద్యాధికారి దుర్గారావు దొరను కలిశారు. అల్లవరం మండలం గోడి పిహెచ్‌సిపై కాయకల్ప సూచిలో పేర్కొన్న దిగజారిన స్థాయిని ప్రచురించిన విలేకరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు కారెం వెంకటేశ్వర రావు, ఎపిఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.సుధీర్, అల్లవరం ప్రెస్ క్లబ్ సభ్యులు గంటా అరుణ్ కుమార్ కట్టా మురళి, దంగేటి శ్రీనివాస్, త్రిమూర్తులు, రాజేంద్ర పాల్గొన్నారు.

డిఎంహెచ్ఓ కు వినతిపత్రం ఇస్తున్న ప్రజాసంఘాల నాయకులు

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి – మామిడికుదురు

ఉప్పలగుప్తంకు చెందిన కనకాల వెంకట సత్యనారసింహారావు, సంధ్యారాణి దంపతులు, వారి కుటుంబ సభ్యులు, శుక్రవారం అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి అన్నప్రసాద ట్రస్టుకు రూ.10,116 విరాళంగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. వీరికి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ(చక్రి) శ్రీ స్వామివారి చిత్రపటమును అందజేశారు.

దళిత సేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి – అమలాపురం

అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎర్ర వంతెన దగ్గర బుద్ధా నాగరత్నం మెమోరియల్ బ్లడ్ బ్యాంక్ నందు దళిత సేన ఆధ్వర్యంలో దళిత సేన గ్రూప్ సభ్యులు శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దళితసేన అధ్యక్షుడు డేవిడ్ అంబేద్కర్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కోనసీమ కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్.కారెం రవితేజ విచ్చేశారు. 25 మంది యువత రక్తదానం చేశారు. కార్యక్రమంలో వాకపల్లి హరీష్, సాపె రమేష్, జిల్లెల్ల రమేష్, గెద్దాడ బుద్ధరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల్లో ప్రపంచ నేల దినోత్సవం

ప్రజాశక్తి – కె.గంగవరం

మండలంలోని 22 రైతు సేవా కేంద్రాల్లో శుక్రవారం ప్రపంచ నేల దినోత్సవం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి సత్యనారాయణమూర్తి మాట్లా డుతూ భూమాత రక్షణ కార్యక్రమం ప్రపంచ నేల దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. దంగేరు-1రైతు సేవా కేంద్రంలో జరిపిన కార్యక్రమంలో సహాయ సంచాలకులు బి.నాగకుమార్, గ్రామ సర్పంచ్ కొప్పిశెట్టి వెంకటరమణ, ఉప సర్పంచ్ దాట్ల రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి – రావులపాలెం

స్థానిక బెతెస్థ ప్రార్థనా మందిరం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ మొదటి శుక్రవారం బెతెస్థాలో క్రిస్మస్ నిర్వహించుకోవడం సంతోష దాయకమన్నారు. కార్యక్రమంలో రెవరెండ్ విశ్వాసరావు, వారి కుటుంబసభ్యులు, చిలువూరి సతీష్ రాజు, కంఠంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాలగుమ్మి విద్యార్థులకు పలువురి అభినందన

ప్రజాశక్తి – అమలాపురం రూరల్

ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన ధీరుభాయ్ అంబానీ క్విజ్ పోటీలలో పాలగుమ్మి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.ప్రసన్నకుమార్, ఎం.యశస్విని ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విజేతలకు ట్యాబ్‌లను బహుమతిగా అందుకున్నారని హెచ్ఎం గుంట్రు వెంకటేశ్వర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి – కాట్రేనికోన

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నాగిడి నాగేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం కాట్రేనికోన లో ఆయన స్వగృహం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ముమ్మిడివరంలో అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినిని పల్లంకూరు గ్రామానికి చెందిన మోకా గిరిబాబు అపహరించి, అత్యాచారం చేయడంపై తమ ప్రభుత్వం ఇప్పటికే కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిం దన్నారు. నిందితుడికి పార్టీ సభ్యత్వం ఉన్నంత మాత్రాన ఉపేక్షించబోమన్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పరంగా ఆదేశించిన అన్నారు. స్థానిక ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ఆదేశాల మేరకు నిందితుడు మోకా గిరిబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ, పార్టీ సభ్యత్వాన్ని రద్దుచేశామని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ సమావేశంలో జనసేన, టిడిపి అధ్యక్షులు, సర్పంచ్ చెల్లి సురేష్, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ కాలాడి వీరబాబు, అంగాని నరసింహమూర్తి, బొంతాయి వీరబాబు, రేవు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సాకుర్రు లో ధర్మపాల్ ను పరామర్శిస్తున్న అధికారులు, నాయకులు

ధర్మపాల్‌కు పలువురి పరామర్శ

ప్రజాశక్తి – అమలాపురం రూరల్

టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలుమూరి ధర్మపాల్‌ను శు క్రవారం సాకుర్రు గ్రామంలోని ఆయన స్వగృహంలో పలువురు పరామర్శించారు. ఇటీవల ఆయనకు చేతికి గాయమైన కారణంగా వైజాగ్ కిమ్స్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నారు. ప్రస్తుతం ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ధర్మ పాల్ ను పరామర్శించిన వారిలో అమలాపురం మునిసిపల్ కమిషనర్, సాకుర్రు గ్రామ హైస్కూల్ మెగా పేరెంట్ టీచర్స్ స్పెషల్ ఆఫీసర్ నిర్మల్‌కుమార్, డి.ఎల్‌డిఓ పెట్ట బొజ్జిరాజు, మండల పార్టీ అధ్యక్షులు బొజ్జిరాజు, మండల పార్టీ అధ్యక్షులు చొల్లంగి సాయిబాబా, యూనిట్ ఇన్‌ఛార్జ్ ముత్తాబత్తుల రమణ, అజ్జరపు శేషులు, దారా బాలకృష్ణ, నాగాబత్తుల శివ, ముదిసెట్టి వెంకన్న తదితరులు ఉన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి – కడియం

స్క్రబ్ టైఫస్ జ్వరం విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కడియం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రత్న మాధురి తెలిపారు. స్క్రబ్ టైఫస్ కీటకాలు ఆగస్టు నుంచి ఫిబ్రవరి నెలల మధ్య దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల పక్కన నివసిస్తున్నాయన్నారు. ఈ కీటకాలు కుట్టిన వారికి శరీరంపై చిన్న నల్ల దద్దుర్లు వస్తాయన్నారు. వణుకుతో కూడిన జ్వరం వస్తుందని, కొందరిలో తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు కూడా కలగొచ్చన్నారు. కొన్ని కేసుల్లో నల్ల మచ్చ కనిపించకపోయినా, మూడు రోజుల పైబడి జ్వరం ఉంటే కచ్చితంగా వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ వ్యాధి నిర్ధారణకు ఆసుపత్రిలో ర్యాపిడ్ టెస్ట్ చేస్తున్నామన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఎలిసా టెస్ట్ ద్వారా గుర్తించొచ్చన్నారు. అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకుంటే స్క్రబ్ టైఫస్ జ్వరాల వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, కాళ్లు, చేతులు కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలని సూచించారు.

ఘనంగా సారంగదరుడు పుట్టినరోజు

ప్రజాశక్తి – గోకవరం

జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సమక్షంలో వెదురుపాక టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి బత్తుల శ్రీనివాస్ "సారంగదరుడు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ కేక్ కట్ చేసి బత్తులకు తినిపించి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు. ఆయన ఎంఎల్ఎ పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అడపా భరత్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌వివిఎస్.అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉంగరాల రాము, సొసైటీ ఛైర్మన్ గాజింగం సత్తిబాబు, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కన్నబాబు, సొసైటీ మాజీ ఛైర్మన్ దాసరి తమన్న దొర, తంటి కొండ దేవస్థానం ఛైర్మన్ బద్దిరెడ్డి అప్పన్న దొర, మాజీ జెడ్‌పిటిసి పోలాని బోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

పైపులైను పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి – చాగల్లు

మండలంలోని చాగల్లు గ్రామంలో బిసి కాలనీలో రూ.9.5 లక్షల డిఎంఎస్ నిధులతో నిర్మించే పైపులైను పనులకు కొవ్వూరు ఎఎంసి ఛైర్మన్ నాదెళ్ళ శ్రీరామ్‌చౌదరి, టిడిపి సీనియర్ నాయకుడు ఆళ్ల హరిబాబు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల కోసం, ప్రజల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేతా సాహెబ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సువర్ణవేణికి సత్కారం

ప్రజాశక్తి – కడియం

కడియం జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయిని డాక్టర్ బూసి సువర్ణవేణి హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తూర్పుగోదావరి జిల్లా జనరల్ సెక్రటరీగా ఎంపికయ్యారు. శుక్రవారం మెగా పేరెంట్స్ కార్యక్రమం నిమిత్తం హైస్కూల్‌కు విచ్చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమెను సత్కరించారు. అలాగే హెచ్ఎం టి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ మోసిగంటి సత్యవతి, మండల ప్రత్యేక అధికారి మల్లికార్జునరావు, తహసీల్దార్ సునీల్ కుమార్, ఎంఈఓ నాగేశ్వరరావు, మహిళా ఎస్ఐ సుబ్బలక్ష్మి ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సువర్ణవేణిని సత్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

కొవ్వూరు : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు టిడిపి కార్యాలయంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 9 అర్జీలు అందినట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా పింఛన్లు ఇప్పించాలని రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించాలని, రేషన్ కార్డులు ఇప్పించాలని, కూలీలు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రాలు అందాయన్నారు. నియోజకవర్గ టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి, కంఠమని రామకృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిన్ని పాల్గొన్నారు.

వృద్ధులు, వితంతువులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి – గోపాలపురం

రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో మెగా క్రిస్మస్ సందర్భంగా వృద్ధులు, వితంతువులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. 150 మందికి పైగా నంది అవార్డు గ్రహీత బిషప్ డాక్టర్ జి. లియోస్సు, జి.మనీషే చేతుల మీదుగా దుప్పట్లు అందజేశారు. అనంతరం క్యాండిల్ సర్వీసు నిర్వహించి కేక్ కటింగ్ చేశారు. 200 మందికి పైగా విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రక్షణ సేవా సమితి వ్యవస్థాపకులు కన్నం దాసు, అధ్యక్షులు గల్లా ఎలీషా, జి.మధుబాబు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, CHITTURI SUJATHA, W/o. Venkata Narayana Chitturi, R/o. D.No.2-151, Nadupalli, Peravalli Mandal, East Godavari Dist., A.P. I have changed my name from CHITTURI SUJATA (Old Name) to CHITTURI SUJATHA (New Name) hence after called as CHITTURI SUJATHA for all purposes.

CHANGE OF NAME

I, VEGISETTI SUBRAMANYAM, S/o. Satyanarayana, R/o. D.No.2/20, Thokada Rajanagaram Mandal, East Godavari Dist., A.P. I have changed my name from VEGISETTY SUBRAMANYAM (Old Name) to VEGISETTI SUBRAMANYAM (New Name) hence after called as VEGISETTI SUBRAMANYAM for all purposes.

మహారాజశ్రీ 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No. 715/2024

Between:-
Karibandi Venkateswarao ...Platintiff
And
D1. Palukuri Srinivasa Rao, S/o. Suryanarayana, Hindu, aged 55 years, D.No.104-7-485, Adarsa Nagar, Hukumpeta, Rajamahendravaram, East Godavari District.
D2. Palukuri Seetha Mahalakshmi, W/o. Palukuri Srinivasa Rao, Hindu, aged 45 years, D.No.104-7-485, Adarsa Nagar, Hukumpeta, Rajamahendravaram, East Godavari District. ...1,2 Deffendants

పై నంబరు దావాలో 1,2 డిఫెండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి పంపుచున్నారు. కావున ది.16-12-2025 సంఖం తేదీ ఉదయం 10.30గంలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ అభ్యంతరం తెలుపుకోవలెను. లేనియెడల సదరు దావాను మీరు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
అవధానుల సుబ్బారావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
5-12-2025 సెల్.9440749548

మహారాజశ్రీ కొవ్వూరు PRINCIPAL సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు
I.A.181/2024, I.A.182/2024, I.A.183/2024 in O.S.No.218/2016

Between:-
ముళ్లపూడి కేశవరావు ...పిటిషనరు/వాది
మరియు
చంద్రు కృష్ణమూర్తి(డైడ్) Propose lrs ...రెస్పాండెంట్/ప్రతివాది
2. చంద్రు అనూరాధ
3. చంద్రు వినయ్ కుమార్
4. చంద్రు కళ్యాణి
To.
4. చంద్రు కళ్యాణి D/o.(late) కృష్ణమూర్తి, డోర్‌నెం.2-222, రాపాక, H/o. రఘుదేవపురం, సీతానగరం మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన చంద్రు కృష్ణమూర్తి చనిపోయినందున అతని కుమార్తె అయిన మిమ్ములను వారసులుగాను, 4వ ప్రతివాదిగా యాడ్ చేయుటకుగాను కోరుచూ I.A.182/2024 పిటిషనుయున్ను, మరియు సదరు వారసుల పిటిషను దాఖలు చేయుటలో జర్గిన 150 రోజుల ఆలస్యమును Condone చేయుటకుగాను కోరుచూ I.A.183/2024 పిటిషనున్ను, మరియు వారసుల పిటిషనును అలస్యంగా దాఖలు చేసినందున కలిగిన Abatement Order ను Setaside చేయుటకుగాను కోరుచూ I.A.181/2024, పిటిషనును, దాఖలు చేసి, సదరు పిటిషను లను మీకు ఎన్నిసార్లయినను నోటీసులు పంపినప్పటికిన్ని మీరు తీసుకొనక Avade చేయుచున్నందున, యీ ప్రకటన ద్వారా తెలియచేయడమేమనగా మీకు పైన ఉదహరించిన పిటిషనులలో ఏట్టి అక్షేపణలు వున్న యెడల పైన ది.12-12-2025వ తేదిన ఉదయం 10.30గంలకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షముగాను తీర్మానించబడగలదని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.
యాగంటి చలపతి రావు
అడ్వకేటు, కొవ్వూరు
సెల్.9440480154

IN THE COURT OF THE Ist ADDL. DISTRICT JUDGE, RAJAHMUNDRY
E.P.No.4/2023, O.S.No. 191/2015

Between:-
V.Krishnaveni ...DHR
And
G.M.Sujatha & others ...JDR's
JDR1. Gollapalli Margaret Sujatha W/o. Joseph, D.No.45-2-33/1, Andhra Nagar, Rajhmundry.
JDR2. Pothula Helda W/o. Antony David, D.No.45-2-33/1, Andhra Nagar, Rajhmundry.
JDR3. Gollapalli Hepsiba D/o. Joseph, D.No.45-2-33/1, Andhra Nagar, Rajhmundry.
JDR4. Gollapalli Henna Grace D/o.Joseph, D.No.45-2-33/1, Andhra Nagar, Rajhmundry.
JDR5. Gollapalli Hananya Joy S/o. Joseph, D.No.45-2-33/1, Andhra Nagar, Rajhmundry.

పై నంబరులో మీకు శ్రీ కోర్టువారు నోటీసు నిమిత్తం ది.22-12-2025 తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో స్వయంగా కాని వకీలు ద్వారా కాని హాజరై మీ అక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించ బడును.
Rajahmundry 3-12-2025
C.H.V.Prasad Advocate for DHR

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
EP No.17 of 2019 In AC No: 614 of 2015

Between:
Shriram Finance Limited, (Formely known as Shriram Transport Finance Co. Ltd.,) Amalapuram Branch, rep by its GPA holder B.Srinivas Reddy, Amalapuram ...D.Hr
Vs
Mattaparthi Ramesh & another ...J.Drs
1st Jdr: Mattaparthi Ramesh, S/o. Ramarao, D.No.9-70/A, Vutaguntasavaram, Komarigiripatnam, Bendamurulanka, Allavaram (M), Dr.B.R.Ambedkar Konaseema District.
2nd Jdr: Pothuri Venkataraju, S/o.Satyanarayana Raju, D.No.4-47/1, Gandhi Statue Road, Pidaka Street, Ryali, Atreyapuram (M), Dr.B.R.Ambedkar Konaseema District.

The above named D Hr company has instituted the above ARB EP against you, and the same stands posted to 12-12-2025 at 10.30 A.M. for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//
G.V.V.S.N. Guptha, Amalapuram Advocate, Amalapuram
Dt.24-11-2025 Cell: 98494 70531